రాగం: మధ్యమావతి

తాళం: ఆది

ఉయ్యాలా బాలునూచెదరు కడు
నొయ్య నొయ్య నొయ్యనుచు

1. బాలయవ్వనలు పసిడిఉయ్యాల
బాలునివద్ద బాడేరు
లాలి లాలి లాలి లాలమ్మ (యెల్ల)
లాలి లాలి లాలి లాలనుచు

2. తమ్మిరేకు గనుదమ్ముల నవ్వుల
పమ్ముజూపుల బాడేరు
కొమ్మలు మట్టెల గునుకుల నడపుల
ధిమ్మి ధిమ్మి ధిమ్మి ధిమ్మనుచు

3. చల్లుజూపుల జవరాండ్లు రే-
పల్లెబాలుని బాడేరు
బల్లిదు వేంకటపతిజేరి యందెలు
ఘల్లు ఘల్లు ఘల్లు ఘల్లనుచు